**జననేతకు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ**

గజమాలతో సత్కరించిన బిజెపి కార్యకర్తలు -అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా జన్మదిన వేడుకలు



2



నేటి ప్రభాత

# సూర్య

జాతీయ తెలుగు దిన పత్రిక

తెలంగాణ జిల్లాలు

బుధవారం 11 జూన్ 2025 | ఎడిటర్ పాలగోని రాజేష్ | పేజీలు 4 | వేల 4


## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

# దారెటు?

- మంత్రి పదవి దక్కకపోవడంతో అసంతృప్తిలో రాజగోపాల్ రెడ్డి
- బుజ్జగించే ప్రయత్నం చేసిన కాంగ్రెస్
- మరో మూడు మంత్రి పదవుల్లో స్థానం కోసం ప్రయత్నాలు..!
- అనుచరలు, కార్యకర్తలతో చర్చించి కార్యాచరణ..!




## షాద్ నగర్‌లో జై బాపూ..

జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమం

## విజయవంతం..

భారీ ర్యాలీ టిపిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్‌కు అడుగడుగున ఘన స్వాగతం..

4




## నటరాజ డాన్స్ అకాడమీ

## వార్షికోత్సవ వేడుకలు

ఇబ్రహీంపట్నం, ప్రభాత సూర్య ప్రతినిధి జూన్10

నటరాజ డాన్స్ అకాడమీ డాన్స్ మాస్టర్ అశ్విని ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం వైష్ణవి ఫంక్షన్ హాల్ లో మంగళవారం సాయంత్రం డాన్స్ అకాడమీ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జ్ఞాన సరస్వతి ఫౌండేషన్ ఫౌండర్ సదా వెంకటరెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసిపి కేపివి రాజు హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. సదా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశంలో కనుమరుగవుతున్న భారత సంస్కృతిని వీనికి తీయాల్సిన అవసరం ఎంతైనా ఉందని నేటి యువత అన్య దేశ సంస్కృతిలను ప్రోత్సహిస్తూ దేశ కలలను మరుస్తున్నారు. ఇలాంటి తరుణంలో ఇబ్రహీంపట్నం ప్రాంతంలో కూచిపూడి నాట్యాన్ని ప్రోత్సహిస్తూ పాఠశాలను ప్రారంభించిన మాస్టర్ అశ్విని ముందు ముందు కూడా ఇలాంటి గొప్ప కార్యక్రమాలు నిర్వహిస్తూ ఈ నాట్య పాఠశాలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన నాట్యం అందర్నీ ఆకర్షితులను చేశాయి. ఏసిపి రాజు మాట్లాడుతూ ఒక దేశాన్ని పాడు చేయాలంటే ఆ దేశం సంస్కృతిపై, కలలపై దెబ్బతిస్తే చాలు చదువుతోపాటు వ్యాయామం, సంస్కృతి కలలపై, పట్టు ఉండాలి. ఈరోజుల్లో యువత తీన్మార్ డాన్స్ లు చేయడానికి ముందుకొస్తున్నారు కానీ ఇలాంటి కల్చరల్ కలలపై పట్టు సాధించడం లేదు. శరీరం, మనసు ఏకాగ్రతలు చేస్తూ చేసేదే కూచిపూడి అన్నారు. అశ్విని లాంటి గురువు ఇబ్రహీంపట్నంలో ఉండడం మన పిల్లలు చేసుకున్న అదృష్టం అన్నారు. అనంతరం ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వందేమాతరం ఫౌండేషన్ స్టేట్ సెక్రెటరీ మాధవరెడ్డి, ఇబ్రహీంపట్నం సీఐ జగదీష్, ఉపాధ్యాయులు వెంకటేష్, శివ విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# పీర్జాదిగూడలో కొనసాగుతున్న 100రోజుల ప్రణాళిక





మేడిపల్లి-ప్రభాత సూర్య:
ఒక మార్పు అభివృద్ధికి మలుపు అను నినాదంతో ప్రారంభమైన 100 రోజుల ప్రణాళిక 9వ రోజు విజయవంతమైనట్లు నగరపాలక సంస్థ కమిషనర్ టిఎస్ విఎన్ త్రిల్లేశ్వర్రావు అన్నారు. మంగళవారం 9వ రోజు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి చెత్త సేకరణ, చెత్తను వేరుచేయు విధానం, వీధికుక్కల నియంత్రణ కార్యక్రమములపై అవగాహన, నాలాల పూడికతీయుట, ట్రేడ్ లైసెన్స్ లేని షాపులను గుర్తించుట, పీర్జాదిగూడ పెద్ద చెరువు, పుల్చెరుకుంట మరియు పర్వతాపూర్ చెరువులలో గుర్రపు డెక్క తొలగించుటకు తీసుకును చర్యలు, ప్రజలతో అవగాహన కలిగించేందుకు మైక్ ప్రకటనలు చేయుట, సూచిక బోర్డులు ఏర్పాటు చేయుట వంటి అంశాలు ఉన్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని, ప్రజలందరు ఈ కార్యక్రమంలో భాగస్వాములై "స్వచ్ పీర్జాదిగూడ"కు కలసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శోభాశంకర్, డిప్యూటీ ఇ.ఇ జి.సాయినాథ్ గౌడ్, మేనేజర్లు క్రాంతికుమార్, కిశోర్ కుమార్, ఎస్ఐ ప్రవీణ్ కుమార్, ఇన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి. బాలమురళికృష్ణ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జననేతకు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ

**గజమాలతో సత్కరించిన బిజెపి కార్యకర్తలు -అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా జన్మదిన వేడుకలు**





యాచారం సూర్య న్యూస్ ( జూన్ 10):. మాజీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాష యాచారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో జన్మదిన వేడుకలను మాజీ మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్, బిజెపి మండల అధ్యక్షుడు విజయ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం అనంతరం.. ఆయనకు బిజెపి కార్యకర్తలు, నాయకులు, సానుభూతిపరులు జన్మదిన వేడుకల సందర్భంగా గజమాలతో సత్కరించారు. ఆయురారోగ్యాలతో బిజెపి పార్టీలో కీలకమైన పదవి బాధ్యతలు పొందాలని కోరుకున్నారు. భవిష్యత్తులో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే గా బాధ్యతలు ఆశీర్వదించారు. బిజెపి సీనియర్ నాయకులు గోకి కార్ రమేష్, నడికుడి కృష్ణ, శ్రీధర్ గౌడ్, కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దారెటు?

ప్రభాత సూర్య-తెలంగాణ బ్యూరో: తెలంగాణ మంత్రి వర్గ విస్తరణలో ముగ్గురికి అవకాశం దక్కింది. ఈ విస్తరణ కాంగ్రెస్ లో చిచ్చు రేపింది. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, సుదర్శన్ రెడ్డి వంటి నేతలు తమకు పదవులు దక్కకపోవడంతో పార్టీ అధిష్టానంపై అసహనంగా ఉన్నారు. ప్రధానంగా రాజగోపాల్ రెడ్డి గంపెడు ఆశాలు నిరాశ అయ్యాయి. దీంతో పార్టీ అగ్ర నేతలు రాజగోపాల్ రెడ్డితో చర్చలు జరిపి...బుజ్జగించినా...ఆయన వినడం లేదని తెలుస్తోంది. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మంత్రి వెంకట్ రెడ్డి సోదరుడని అందిరికీ తెలిసిన విషయమే. ఐతే అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీజేపీ నుంచి కాంగ్రెస్ లో చేరారు. గతంలో కాంగ్రెస్ నేత అయినప్పటికీ కొన్ని కారణాల వల్ల బీజేపీలో చేరి అక్కడ ఇమడ లేక...మళ్లీ సొంత గూటికే వచ్చారు. ఐతే ఎన్నికల ముందు పార్టీ మారుతూ పార్టీ పెద్దల దగ్గర మంత్రి పదవిపై అష్యూరెన్స్ తీసుకొనే చేరినట్టు స్వయంగా రాజగోపాల్ రెడ్డి చెప్పారు. ఐతే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక...తన అన్న సీనియర్ నేత వెంకట్ రెడ్డికి మంత్రి పదవి దక్కింది. తనకు కూడా పదవి దక్కుతుందని ఎంతో కాలంగా ఎదురుచూస్తున్నారు. మంత్రి వర్గ విస్తరణ జరిగిన ప్రతీసారి మంత్రి పదవి కోసం పైరవీలు చేశారు. తాను మంత్రి పదవి ఆశిస్తున్నట్టు బహిరంగంగా చెప్పారు. తనకు మంత్రి పదవి ఇస్తామని ఆఫర్ చేస్తేనే...కాంగ్రెస్ లోకి వచ్చానని...తనతో పాటు ఇతర నేతలను గెలిపించుకున్నట్టు ప్రెస్ మీట్ పెట్టి మరి చెప్పారు. ఐతే సీనియర్ నేత జానారెడ్డి అధిష్టానానికి మంత్రి పదవులపై లేఖ రాయడం... ఆ లేఖపై రాజగోపాల్ రెడ్డి విమర్శలు తీవ్ర చర్చనీయాంశం అయ్యాయి. జానారెడ్డిని దృతరాష్ట్రుడితో పోల్చి మాట్లాడటంతో హైకమాండ్ కూడా సీరియస్ అయ్యింది. ఆ తర్వాత వివరణ కూడా ఇచ్చుకున్నారు. కానీ ఈసారి జరిగిన మంత్రి వర్గ విస్తరణలో ఆయనకు మొండి చెయ్యే దక్కింది. ఐతే ఆయనను బుజ్జగించేందుకు ఏఐసీసీ ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్ చర్చలు జరిపేందుకు ప్రయత్నించగా...కలవడానికి ఇష్టపడలేదని తెలుస్తోంది.ఐతే మంత్రి పదవి దక్కకపోవడంతో ఆయన అనుచరులు సైతం కాంగ్రెస్ అధిష్టానంపై ఆగ్రహంగా ఉన్నారు. దీంతో రాజగోపాల్ రెడ్డి ఏ నిర్ణయం తీసుకుంటారని తీవ్ర ఆసక్తి నెలకొంది. ఇప్పటి వరకు రాజగోపాల్ రెడ్డి ఈ అంశంపై స్పందించలేదు. అలాగని తాను అలకవీడినట్టు ప్రకటించలేదు. కానీ తన అనుచరులు, కార్యకర్తలతో చర్చిస్తున్నట్టు తెలుస్తోంది. ఇక తనకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని చెప్పినట్టు సమాచారం. మరి ఆయన తదుపరి కార్యాచరణ ఏంటనేది ఉత్కంఠ రేపుతోంది.





# ఘనంగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అగ్గనూర్ బస్వం జన్మదిన వేడుకలు

**- అగ్గనూర్ బస్వంకు శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి చీఫ్**

షాద్ నగర్ ప్రభాత సూర్య ప్రతినిధి (జూన్ 10):
జై భీమ్ జై బాబు జై సంవిధాన్ కార్యక్రము అనంతరం,షాద్ నగర్ మున్సిపాలిటీ కి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అగ్గనూర్ బస్వ%శీ% జన్మదిన సందర్భంగా శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ,

# ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన రాష్ట్ర డిప్యూటీ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ బి.హరి సింగ్



రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, ప్రభాత సూర్య ప్రతినిధి జూన్ 10 రంగారెడ్డి జిల్లాలోని రాజేందర్ నగర్ ఈవీఎం గోడౌన్స్ ను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ త్రైమాసిక తనిఖీ నిర్వహించారు. భద్రపరిచిన బ్యాలెట్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని గదులను రాష్ట్ర డిప్యూటీ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ బి. హరి సింగ్ జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భాంగా మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్బంగా డిప్యూటీ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ బి. హరి సింగ్ అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంభద్రపరిచిన గోడౌన్ ను వారి సమాక్షంలో సీల్ వేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలోరాజేందర్ నగర్ ఆర్డీఓ వెంకట్ రెడ్డి, తహశీల్దార్, వేర్ హౌస్ ఇంచార్జ్ బొమ్మ రాములు, సంబంధిత అధికారులు, బిజెపి పార్టీ నుండి శ్రీధర్, బిఎస్పీ పార్టీ నుండి శ్రీనివాస్, ఎం.ఐ.ఎం పార్టీ నుండి తాహెర్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పేకాట ఆడితే కఠిన చర్యలు తప్పవు:

**-నారాయణఖేడ్ ఎస్సై విద్యా చరణ్ రెడ్డి**

(నారాయణఖేడ్:
పేకాట లాంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ విద్యా చరణ్ రెడ్డి హెచ్చరించారు.సోమవారం నారాయణఖేడ్ మండలంలోని జగన్నాథ్‌పూర్ గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతుండగా పోలీసులకు సమాచారం అందడంతో అక్కడికి చేరుకొని వారిని పట్టుకున్నారు.ఈ సందర్భంగా రూ. 8,100 నగదు మరియు 52 పేకాట ముక్కలు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ తెలిపారు. చట్టానికి విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తించినా వారి మీద తగిన చర్యలు తప్పవని, గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో సైతం ఇంగ్లీష్ మీడియం చదువు.

షాద్ నగర్ ప్రభాత సూర్య ప్రతినిధి( జూన్ 10) : ప్రైవేట్ పాఠశాలలకు వద్దు ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను పంపించండి అని మండల ఎంఈఓ టి.మనోహర్ అన్నారు.మంగళవారం నాడు ఫరూఖ్ నగర్ మండలంలోని కంసాన్ పల్లి చించోడు చౌలపల్లి కిషన్ నగర్ హాజీపల్లి పీర్లగూడెం వాచ్యతండ కర్ణంకుంట తండా గిరాయిగుట్ట తండాలో గ్రామ గ్రామాన బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఈఓ మాట్లాడుతూ..విద్యార్థుల తల్లిదండ్రులు ఎవరు కూడా తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపవద్దని ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన కొనసాగుతుందని విశాలమైన తరగతి గదులలో ప్రశాంత వాతావరణంలో విద్యాబోధన ప్రత్యేక తరగతులతో పాటు వ్యక్తిగత శ్రద్ధ ప్రభుత్వము ఉచిత పాఠ్యపుస్తకాలు రెండు జతల యూనిఫాం ఉచిత మధ్యాహ్న భోజనం మనోవికాసాభివృద్ధికి సాంస్కృతిక కార్యక్రమాలు ఆటలు ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు స్కాలర్షిప్ సౌకర్యం పుస్తకాలు ఇలా ప్రభుత్వము మౌలిక వసతుల కల్పనతో పేద విద్యార్థులకు విద్యను అందించేందుకు కృషి చేస్తుందని కాబట్టి ప్రైవేటు పాఠశాలలకు వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులు లక్షల రూపాయల అప్పులు చేసుకొని ఇబ్బందులు పడకూడదని ప్రభుత్వ పాఠశాలలో సైతం అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో తెలుగు ఇంగ్లీష్ మీడియం విద్యను అందిస్తున్నామని అన్నారు. మంగళవారం నాడు



ఫరూఖ్ నగర్ మండలంలోని కంసాన్ పల్లి చించోడు చౌలపల్లి కిషన్ నగర్ హాజీపల్లి పీర్లగూడెం వాచ్యతండ కర్ణంకుంట తండా గిరాయిగుట్ట తండాలో గ్రామ గ్రామాన బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా సొంత డబ్బులు వెచ్చించి ప్రత్యేక వాహనంతో బడిబాట కార్యక్రమం ప్రచారాన్ని విస్తృతంగా కొనసాగిస్తున్నారు .బడిబాట కార్యక్రమంలో సుమారు 71 మంది విద్యార్థులు వివిధ గ్రామాల్లో ప్రైవేటు పాఠశాల నుండి ప్రభుత్వ పాఠశాలలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ టి మనోహర్ మండల నోడల్ ఆఫీసర్ రసూల్ ఉపాధ్యాయ సంఘాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఈసి శేఖర్ గౌడ్ (మామ)కు కాంగ్రెస్ పార్టీ జిల్లాఅధ్యక్ష పదవిఇవ్వాలి

### -కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్.

మంచాల, ప్రభాత సూర్య ప్రతినిధి జూన్ 10 ఇబ్రహీంపట్నంనియోజకవర్గంలో మొదటి నుండి పార్టీలో పదవి ఉన్నా లేకపోయినా ప్రజలతో మమేకమై ప్రజల మధ్యలో ఉంటున్న కాంగ్రెస్ పార్టీలోఒకబీసీనాయకుడిగామంచి పేరున్న గొప్పనాయకుడుఈసి.శేఖర్ గౌడ్(మామ). నియోజకవర్గం లోప్రజలకు ఎలాంటి ఆపదవచ్చినా ఫోన్ చేసి శేఖర్ మామఇక్కడ సమస్యఉన్నదని చెప్పగానేవెంటనే స్పందించి ప్రజలసమస్యలు తెలుసుకొని సమస్యల పరిష్కారం కోసం పనిచేసేమంచిపేరున్న నాయకుడు శేఖర్ గౌడ్ మామ. ప్రజలకోసంఎల్లప్పుడూ పనిచేసేనాయకులకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం తగినగుర్తింపుఇచ్చి న్యాయంచేయాలన్నారు. అప్పుడేఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిస్తాయిలో బలోపేతంఅవుతుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక శాతం సర్పంచ్ లు ఎంపీటీసీలు కైవసంచేసుకునే అవకాశం ఉంటుందన్నారు. వెంటనేపార్టీఅధిష్ఠానం స్పందించి ఇబ్రహీంపట్నంని యోజకవర్గంలో బీసీ నాయకుడైన ఈసి శేఖర్ గౌడ్ మామకు కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డిజిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరారు





# ఘనంగా గంగిడి జన్మదిన వేడుకలు..

ఎల్బీనగర్ -ప్రభాత సూర్య :భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ గంగిడి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలను హైదరాబాద్ లోని ఆయన నివాసంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. బీజేపీ ఓబీసీ రాష్ట్ర నాయకులు నారోజు కుమారస్వామి చారి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు గంగిడి మనోహన్ రెడ్డిని ఆ నివాసంలో కలిసి శాలువాతోసన్మానించి, పూలే బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కుమార స్వామి మాట్లాడుతూ .... మీ భవిష్యత్తు మరింత శోభాయమానంగా, ఉన్నతంగా, మీరు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి, సమున్నతంగా, సంపూర్ణ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు సంతోషంగా వుండాలని ఆశిస్తూ నియోజకవర్గ ప్రజలకు సేవలందిస్తూ ఉండాలని కోరుకుంటున్నాట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా అధికార ప్రతినిది యాస అమరేంధేర్ రెడ్డి. ఓబీసీ జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ మండల అధ్యక్షుడు రాజేందర్ నాయక్ జిల్లా నాయకులు పందుల రాములు గౌడ్ .గ్యార గోపాల్ . మండల్ ప్రధాన కార్యదర్శి చాపల వెంకటేష్ . ఎస్సి మోర్చా అధ్యక్షులు చెల్లం శంకర్,అంబాలా రమేష్ గౌడ్ ,ముత్యాలు తది తరులు పాల్గొన్నారు.

## రాయికోడ్ మండల మానవ హక్కుల చైర్మన్‌గా సంతోష్ కుమార్ ఎన్నిక

రాయికోడ్)

జాతీయ మానవహక్కుల కమిటీ సంగారెడ్డి జిల్లా ఛైర్మెన్ వినయ్ పవర్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు రాయికోడ్ మండల నూతన చైర్మన్ గా హల్బుగి సంతోష్ కుమార్ ను ఎన్నికోవడం జరిగిందని న్యాల్కల్ మండల చైర్మన్గా రాజానర్సింహా ను ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు.వీరికి రాయికోడ్ మండల వీర శైవ లింగాయత్ సమాజ్ అధ్యక్షులు మహ్మదాపూర్ మాజీ సర్పంచ్ సంగమేశ్వర్ పాటిల్ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జగదీష్,దత్తు పాటిల్,విశ్వనాథ్,జంబ్గి మాజీ సర్పంచ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో చేపట్టే మెగా హెల్త్ శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

### --ముఖ్య అతిథులుగా..లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు అధ్యక్షులు లయన్ పసుల లక్ష్మారెడ్డి.. --గ్రామ సర్పంచ్ శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో

షాద్ నగర్ ప్రభాత సూర్య ప్రతినిధి (జూన్ 10): కేశంపేట మండలం లేమామిడి గ్రామంలో లయన్స్ క్లబ్, వారు గ్రామ మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంపు కీ,శే, పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, కీ,శే, గోగు దేవకమ్మ, కీ,శే, గోగు వెంకట్ రెడ్డి ల జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన మెగా హెల్త్ శిబిరాన్ని లయన్స్ క్లబ్ అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ మెగా వైద్య శిబిరంలో డాక్టర్ వి. దామోదర్ రెడ్డి, సివి. వెంకటరెడ్డి, డాక్టర్ ఇ, కృష్ణ డాక్టర్ల బృందంచే మధుమోహ లయన్ సంపత్, కంటి వైద్యులు ఎం. చంద్రశేఖర్ ల ఆధ్వర్యంలో ఈ పరీక్షలు నిర్వహించారు. సుమారు 400 మందికి ఆరోగ్య పరీక్షలు మధుమేహ, కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేసినట్లు క్లబ్ అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి,క్యాంప్ చైర్మన్ లయన్ పి.అంజి రెడ్డిలు క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి దోనాదుల మహేష్, జిల్లా చైర్మన్లు కే. రామ్ రెడ్డి, జూలూరు లింగయ్య, కండె. ఓంకారం, జూనూరి రమేష్, లయన్ సభ్యులు కొండల్ రెడ్డి, పాండురంగారెడ్డి, సంపత్, సురేందర్ రెడ్డి, బి. అంజిరెడ్డి, పిఆర్ఓ పాషా, లేమామిడి గ్రామ మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్, గోగు జగత్ రెడ్డి, కారుర్ జగత్ రెడ్డి, మన్మధ రెడ్డి, జేపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, సురేష్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.మెగా హెల్త్ శిబిరాన్ని రామకృష్ణాపురం పి అంజిరెడ్డి పర్యవేక్షించారు. గ్రామంలో హెల్త్ క్యాంప్ శిబిరాన్ని విచ్చేసిన వారందరికీ సౌకర్యాలు హెల్త్ క్యాంపు కార్యక్రమాన్ని మరియు భోజనాలు గోగు జగత్ రెడ్డి దగ్గర ఉండి నిర్వహించారు. లేమామిడి గ్రామంలో హెల్త్ క్యాంపు కార్యక్రమం కోసం మరియు గ్రామంలో అనారోగ్యంతో ఉన్న ప్రజల కోసం వృద్ధుల కోసం, ఆరోగ్యకరమైన సమస్యల తో బాధపడుతున్న గ్రామ



ప్రజల కోసం ఎంతో శ్రమించి లయన్స్ క్లబ్ వారిచే ఉచిత హెల్త్ క్యాంపు గ్రామంలో ఏర్పాటు చేయాలని అందరిని ఒప్పించి మెప్పించి గ్రామంలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయటానికి కృషిచేసిన గ్రామ మాజీ సర్పంచ్ మాదగోని శ్రీశైలం గౌడ్ ను పలువురు అభినందిస్తూ.. గ్రామంలో ఉన్న అనారోగ్యలు యువకులు గ్రామంలోని నాయకులు, పెద్దలు శ్రీశైలం గౌడ్ ను అభినందిస్తున్నారు.
శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. గ్రామంలో లయన్ క్లబ్



ఆమనగల్లు వారు ఉచిత మెగా హెల్త్ శిబిరాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. గ్రామంలో ఆరోగ్యంగా గ్రామ ప్రజలు ఉండాలని మరియు గ్రామంలో ప్రజలు ఆరోగ్యంగా.. సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని నా కోరిక మేరకు హెల్త్ క్యాంపు నిర్వహించిన నిర్వాహకులకు సహకరించిన గ్రామస్తులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు.

# షాద్ నగర్ లో జై బాపూ.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమం విజయవంతం..

షాద్ నగర్ ప్రభాత సూర్య ప్రతినిధి (జూన్ 10):

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జై బాపూ.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమం విజయవంతమైంది. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో గత కొద్ది రోజులుగా గ్రామీణ ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు తిరుగుతూ బాపు ఆశయాలను గ్రామాలలో ప్రచారం చేస్తున్నారు. గ్రామాలలోఈ కార్యక్రమానికి మరింత ఊపు తేవడంతో మంగళవారం పట్టణంలోని ఈడెన్ గార్డెన్ లో ఇదే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ రావలసి ఉండగా అనివార్య కారణాల వల్ల రాలేదు. అయితే టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చారు. తొలిసారి నియోజకవర్గానికి వచ్చిన ఆయనకు కాంగ్రెస్ నాయకులు అడుగడుగున స్వాగతం పలికారు. ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో తిమ్మాపూర్, కొత్తూరు, నందిగామ ప్రాంతాలలో ఆయనకు ఘన స్వాగతం లభించింది. షాద్ నగర్ క్యాంపు కార్యాలయం వద్దకు చేరుకున్న ఆయనను భాజా భజంత్రీలు, బాణ సంచాల మధ్య ర్యాలీగా ఈడెన్ గార్డెన్ కు తీసుకువెళ్లారు. అంతకుముందు పట్టణ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఇక్కడ పూర్తిస్థాయిలో విజయవంతం చేయడంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విజయం జయించారు.

మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ..

దేశం కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టిన బాపూజీది దేశభక్తి.. అలాంటి బాపూజీ, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్లను విమర్శించే భారతీయ జనతా పార్టీ దేశానికే ఓ దుష్టశక్తి అని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి అన్నారు. జై బాపూ.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పదేళ్లపాటు దేశాన్ని ఏలిన భారతీయ జనతా పార్టీ నిరుపేదల కోసం ఒక ఇంటిని కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. పదేళ్ల ముందు కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇళ్ళని ఇచ్చిందని, తిరిగి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాకే ఇందిరమ్మ ఇల్లు మళ్లీ తెరపైకి వచ్చిందని గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ పైన, మహనీయుల పైన దుష్ప్రచారాలు చేస్తున్న భారతీయ జనతా పార్టీ నాయకుల కుటీల యత్నాలను తిప్పికొట్టే ఈ కార్యక్రమం గ్రామ గ్రామానికి తీసుకువెళ్లడంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషిని ఆయన అభినందించారు. రాష్ట్రంలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక పరిస్థితిని అధిగమించి సమస్యను నివారించాడని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ..

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్ని విషయాలలోనూ సూపర్.. అంటూ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేకంగా అభినందనలు కురిపిస్తూ ప్రశంసిస్తూ కితాబు ఇచ్చారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ శంకర్ షాద్ నగర్ నియోజకవర్గానికి ఓ భరోసా అని ఆయన పేర్కొన్నారు. క్రమశిక్షణతో ముందుకు సాగుతూ ప్రగతి దిశగా దూసుకు వెళుతున్నారని, అందరినీ కలుపుకుపోతూ నియోజకవర్గాన్ని ఒక తాటిమీద ముందుకు నడిపిస్తున్నారని ఆయన ప్రశంసించారు. ముఖ్యంగా టిపిసిసి చీఫ్ మాటల్లో రాష్ట్రంలోనే షాద్ నగర్ నియోజకవర్గ నెంబర్ వన్ అంటూ సంబోధించారు. అదేవిధంగా రాహుల్ గాంధీ భారతదేశాన్ని రాజకీయంగా, భౌగోళికంగా పూర్తిగా చదివిన వ్యక్తి అని అభినందించారు. ఇలాంటి వ్యక్తులకు ప్రజల అండ ఉంటే ఏదైనా సాధిస్తారని అన్నారు. రాష్ట్ర పార్టీలోనే వీర్లపల్లి శంకర్ అంటే పార్టీకి ఒక పెద్ద భరోసాని ఆయన ప్రశంసించాడు. నియోజకవర్గంలో జరిగిన ఈ కార్యక్రమానికి రావడం తనకు ఎంతో సంతృప్తి ఇచ్చిందని, ఇక్కడ తనకు ఎంతో ఆదరణ లభించిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. భారత జాతిపిత మహాత్మా గాంధీని అవమానిస్తూ మాట్లాడే బిజెపి నాయకులకు, ఆర్ఎస్ఎస్ నాయకులకు పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. స్వాతంత్రం వచ్చిన అనంతరం ప్రతి కులం, ప్రతి మతం మనదే అని భావించి అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించారని, అలాంటి రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రకు బిజెపి తెరతీసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మతాలు, కులాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయాలు చేస్తూ పదవులే అలంకారంగా బిజెపి బతుకుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం సామాన్యుల కోసం చేసిన పని ఒక్కటి కూడా లేదని ఆయన అన్నారు. పెట్రోలు ధరలు, డీజిల్ ధరలు, గ్యాస్ ధరలు, జీఎస్టీ లను సామాన్యులపై రుద్ది అంబానీ ఆధాని వంటి వాళ్లను పోషించేందుకు నడుము కట్టిందని ఆరోపించారు. భారతదేశం రాజ్యాంగాన్ని కోల్పోయే పరిస్థితిలో ఉందని, దీనిని కలిసికట్టుగా కాపాడుకునే బాధ్యత ప్రతి పౌరుడు పైన ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణ లక్ష్యంగా భారత్ జోడు యాత్ర ద్వారా ఈ అంశాన్ని రాహుల్ గాంధీ గట్టిగా ప్రజల్లోకి తీసుకువెళ్లారన్నారు. ఆయన ఉన్నంతవరకు రాజ్యాంగాన్ని మార్చడం బిజెపి తరం కాదని స్పష్టం చేశారు. భారతదేశ ప్రజలందరినీ ఒక తాటిపైకి తీసుకువచ్చి రాజ్యాంగ పరిరక్షణకు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ లో అధికారం రాదని తెలిసిన తెలంగాణ ఇచ్చిన





ఘనత సోనియా గాంధీదని, అధికారం కోసం ఎంతటి స్థాయికైనా దిగజారే చరిత్ర మోడీదని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలను అర్థం చేసుకొని గ్రామీణ ప్రాంతాల ప్రజల వద్దకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత నేతలు కార్యకర్తలపై ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, డిసిసి అధ్యక్షులు నరసింహారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మున్సిపల్ అధ్యక్షులు కొంకళ్ళ చెన్నయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండ్రాతి బాలరాజు గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ యాదయ్య యాదవ్, మసూద్ ఖాన్, చెంది తిరుపతిరెడ్డి, శివ శంకర్ గౌడ్, శ్యామ్ సుందర్ రెడ్డి, సుదర్శన్ గౌడ్, కేశంపేట్ మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, గూడ వీరేశం, జగదీశ్వర్, రావుల పెంటయ్య, గడ్డం శ్రీనివాస్ యాదవ్, రఘునాయక్, బస్వం అప్ప, విశ్వం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జాంగారి రవి ఎస్టీ సెల్ అధ్యక్షుడు, మహిళా అధ్యక్షురాలు అనసూయమ్మ, నరేందర్ రెడ్డి, అప్పి, మనీష్, యాదగిరి యాదవ్, ఇబ్రహీం, కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రిజర్వేషన్ సాధించిన మందకృష్ణ మాదిగ సన్మానించేందుకు వేలాదిమంది తరలిరండి

### -కాళ్ల జంగయ్య పిలుపు

యాచారం సూర్య న్యూస్ ( జూన్ 10):. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ కు ఈ నెల 19న హైదరాబాదులో సన్మానించేందుకు వివిధ గ్రామాల నుండి వేలాదిమంది వికలాంగులు తరలిరావాలని విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య పిలుపునిచ్చాడు. మంగళవారం యాచారం మండల కేంద్రంలో వికలాంగుల భవనములో జిల్లా అధ్యక్షులు కరెంటు శ్రీనివాస్ నాయక్ అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాలలో వికలాంగులకు గౌరవం గుర్తింపు మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమేనని ఆయన గుర్తు చేశారు. 75 రూ. పెన్షన్,4 వేలు పెరిగింది. కాబట్టి అవార్డు పొందిన తొలిసారిగా హైదరాబాదుకు వస్తున్న సందర్భంగా.. పెద్ద ఎత్తున సానుభూతిపరులు, వికలాంగులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ బోడ ముత్యాలు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మూలిమహేష్, వీహెచ్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గువ్వల యాదయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల బాలరాజు, ముక్కెర పాండు, కొండాపురం బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



## తండ్రి 7వ వర్ధంతి సందర్భంగా సమాధి వద్ద ఘన నివాళులు అర్పించిన తనయులు

నాగలి గిద్ద)

నాగల్ గిద్ధ మండల పరిధిలోని అవుత్ పూర్ గ్రామంలో అంబేద్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర ప్రధనకార్యదర్శి వై.పండరి తండ్రి ఎస్గి ఈరప్ప 7వ వర్ధంతి సందర్భంగా సమాధి వద్ద ఘన నివాళులు అర్పించిన కుటుంబ సభ్యులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాధి వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. కీర్తి శేసులు ఈరప్ప 7వ వర్ధంతి సందర్భంగా ఇంట్లో కుటుంబ సభ్యులు అందరు కలిసి తండ్రి ఇరప్ప గారి జ్ఞాపక స్మృతులను జ్ఞాపకం చేసుకొని రాత్రి మొత్తం జాగరణ చేశామని అంబేద్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర ప్రధనకార్యదర్శి వై. పండరి తెలియ చేసినారు. మీ చెరగని చిరునవ్వు ,మా మనసులో చిరస్థాయిగా నిలిచినా ,మీ మరణం మాకు తీరని లోటు, మీరు మా నుండి దూరమైఏడు సంవత్సరాల కాలం గడిచిన, నీ మధుర స్మృతులు జ్ఞాపకాలు ,మా మదిలో పదిలం. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని బుద్ధ భగవాన్ని ప్రార్థిస్తూ నివాళులు అర్పించిన కుమారులు వై.బాబు,వై.పండరి,వై.ధనరాజ్,వై.మహేష్,వై.సురేష్, కుమార్తెలు అక్కమ్మ,ఇందుమతి,లలితమ్మ, అల్లుళ్లు నవనాథ్,సిందే.తుకారాం, కోడళ్ళు అంబిక,విమల, మనువళ్లు ప్రజ్వల్,ఉజ్వల్ మనుమరాళ్లు శ్రీనిధి,శివని,సుహాసిని,శ్రావణి తదితర కుటుంబ సభ్యులు సమాధి వద్ద ఘనంగా నివాళులు అర్పించారు.